ఎమ్మెల్యే ముందే కొట్లాట..!

- మీటింగ్ సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం
- తట్టుపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల వాగ్వాదం

కురవి, మే 8 : ఎమ్మెల్యే ఎదుటే కాంగ్రెస్ కార్యకర్తలు గొడవకు దిగారు. ఈ ఘటన కురవి మండలం తట్టుపల్లిలో జరిగింది. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రూనాయక్ తట్టుపల్లి గ్రామంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతుండగా గ్రామానికి చెందిన బెల్లి యాకయ్య, దొంతు రాజేశ్ లేచి గ్రామంలో ఏ సమావేశం ఏర్పాటు చేసినా తమకు సమాచారం ఇవ్వడం లేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొత్త యాకన్న కలుగజేసుకొని అందరికీ సమాచారం ఇస్తున్నానని చెప్పాడు. ఈ క్రమంలో వారు రెండు గ్రూపులుగా విడిపోయి గొడవకు దిగారు. ఇరువర్గాల వారు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే వారితో మాట్లాడడంతో వివాదం సద్దుమణిగింది.

వాగ్వాదానికి దిగిన కాంగ్రెస్ నాయకులు

'ఎంపీ ఎన్నికలు బైకాట్'

డోర్నకల్ మండలంలో ఫ్లెక్సీ


రోడ్డుపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

డోర్నకల్, మే8: మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు సిగ్నల్ తండావాసులు 'ఎంపీ ఎన్నికలు బై కాట్' అని బుధవారం వినూత్న రీతిలో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. 'తండాలో 2500 జనాభాతో 720 ఓట్లు ఉన్నాయని, 8 దశాబ్దాలుగా మా తండాకు రోడ్డు వేసే నాథుడు లేడు. ఐటీడీఏ నుంచి రూ. 52 లక్షలు గ్రాంట్ రిలీజ్ అయింది. వర్షాలు పడితే తండాకు ఆటోలు రావు. పిల్లలు స్కూల్ వెళ్లలేకపోతరు. కనీసం 108 వాహనం రావడానికి కూడా ఇబ్బందికరంగా ఉంది. దీనికి రాజకీయ నాయకులు సమాధానం చెప్పాలి. లేదా ఇంటికి ఒక పడవ లేక తెప్ప ఇవ్వాలి. కనీస అవసరాలు తీర్చనంత వరకు మీరు మా ఊరికి ఓట్లు అడగడానికి రావద్దు' అని ఫ్లెక్సీలో రాసిపెట్టారు.

బీఆర్ఎస్‌కు అధిక మెజార్టీ ఖాయం

పార్టీ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డి

మాట్లాడుతున్న భరత్‌కుమార్‌రెడ్డి

గూడూరు, మే 8: అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారని, బీఆర్ఎస్‌కు అధిక మెజార్టీ ఖాయమని పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెళ్లి భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మట్టెవాడ, కొంగరగిద్ద, చంద్రుగూడెం, గూడూరు, లక్ష్మీపురం, రాజన్‌పల్లి గ్రామాల్లో ఆయన ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి కవితను గెలిపించాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో మళ్లీ కేసీఆర్ పాలనకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, ఉపాధ్యక్షుడు వేణ మాధవ్‌రెడ్డి, రవి, ఎంపీటీసీలు రమా మన్మోహన్‌రెడ్డి, బోడ కిషన్, సోమునాయక్, ఈసం ప్రసన్న, నాయకులు వెంకన్న, రహీం, యాదగిరి, రవీందర్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఇస్లావత్ వెంకన్న**, S/o : లచ్చా, **వయస్సు** :27సం||లు, వృత్తి : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. ఇస్లావత్ తండ గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: గ్రామపంచాయితీ మరిపెడ మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లాపరిషత్తు మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్ సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలోని మరిపెడ గ్రామంలోని ఖుష్కి సర్వే నెం. 498 మరియు 499 మింజుమలే ఖాళీ స్థల విస్తీర్ణము : 333.33 చ||గ|| సమము 278.71 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 6921/2011** ఇందులో ఏలాంటి కట్టములు నిర్మాణములు లేవు. ఏ వార్డు బ్లాకు బంధించినది కానటువంటి స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : అమ్మిన వారి స్థలం, **పడమర**: 20 ఫీట్ల ప్రపోజ్డ్ రోడ్,**ఉత్తరం** : అమ్మినవారి స్థలం, **దక్షిణము** : పాంగోతు లింగమ్మ మరియు అమ్మిన వారి స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

జాఫర్(ఫైల్)

నర్సింహులపేట, మే 8: విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని జయపురంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చుక్క జాఫర్ (25) ఖమ్మం జిల్లా కేంద్రంలో బీఎస్సీ నర్సింగ్ చదువుకుంటూ ఆర్ఎంపీగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. జాఫర్ తండ్రి వెంకన్నకు కుక్క కరువడంతో మంగళవారం గ్రామానికి వచ్చాడు. రాత్రి గాలివానకు ఇంటి ఎదుట ఉన్న రేకులు లేచి పోగా బుధవారం సరి చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలింది. కుటుంబ సభ్యులు ఏరియా దవాఖానకు తరలింగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

REAL ESTATE

★మీ ఇంటి ఖాళీ స్థలాలను, వ్యవసాయ భూములను మాకు డెవలప్‌మెంట్‌కు ఇచ్చి మీరు ఆశించినంత పొందండి. వెంటనే సంప్ర: Cell: 9394326111, 7981174745
NTW-314601

CHANGE OF NAME

★I, KODATI SREEDHAR R/o. 16-5-79, Perukawada, Govt. High School, Warangal Dist-506002. TS. That my Father's Name Changed from K. VENKT KRISHNA to KODATI VENKATA KRISHNA (Late).
NT-327816

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

ప్రజలకు అండగా బీఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మళ్లీ ఆగం కావద్దు
- నిరుపేదలకు న్యాయం చేయని సీఎం రేవంత్‌రెడ్డి
- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్ రూరల్, మే 8: రాష్ట్రంలోని పేద ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచిందని, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత వాగ్దానాలను నమ్మి మళ్లీ ఆగం కావద్దని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మల్యాల, సాదుతండా, చోక్లాతండా, రేగడితండాల్లో పార్టీ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా పేదలను ఇబ్బందులు పెడుతోందన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలువడం కోసం ఆ పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలతో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు గమనించి వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఇష్టం వచ్చిన రీతిలో పాలన కొనసాగిస్తున్నారన్నారు. మహిళలు, గిరిజనులు అనేక అవస్థలు పడుతున్నా పట్టించుకోని పరిస్థితి ఉందన్నారు. కేసీఆర్ నేతృత్వంలోనే తండాలు గ్రామ పంచాయతీలుగా మారాయని, అనేక మందికి సర్పంచ్‌లు అయ్యే అవకాశం వచ్చిందని, ప్రతి తండాకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేషన్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లునావత్ అశోక్ నాయక్, వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య, మాజీ సర్పంచులు లక్ష్మీరామచంద్రునాయక్, ఆవుల కుమారీ వెంకన్న, మీరాదాము నాయక్, వినోద, ప్రియాంక, పార్టీ నాయకులు నవీన్‌నాయక్, రమేశ్, వెంకన్న, బాలు పాల్గొన్నారు.

లక్ష మెజార్టీతో కవిత గెలవడం ఖాయం

- కేసీఆర్ బస్సు యాత్రతోనే రైతులకు రైతుబంధు అందింది
- కాంగ్రెస్ హామీలను నెరవేర్చలేదు.. మాయమాటలతో ప్రజలను మోసం చేసింది
- మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, మే 8: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత లక్ష ఓట్ల మెజార్టీతో మళ్లీ గెలుస్తుందని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంటే తట్టుకోలేక కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమేంటని మండిపడ్డారు. మానుకోటలో మేధావి వర్గాలు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇక్కడి ప్రజలు మాటమీద ఉండి పోరాడే వారన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు అదే మార్పు చూపించి ఓటుతో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సుయాత్ర చేపట్టే సరికి సీఎం రేవంత్‌రెడ్డికి వెన్నులో వణుకు పుట్టిందని, దీంతో రైతులకు రైతు బంధు సాయం ఇస్తున్నదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతారన్నా రు. ప్రభుత్వాన్ని నడపాలంటే కేసీఆర్ వలే ముందు చూపి ఉండాలని హితవు పలికారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు రెండు, మూడు స్థానాల కు పడిపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కవితకు మంచి స్పందన వస్తున్నదని, ప్రజలంద రూ లక్ష మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, ప్రధాన కార్యదర్శి గోగుల రాజు, సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ సలీం, ముత్యం వెంకన్న, కర్పూరపు గోపి, మార్నేని రఘు, డౌలాగర్ శంకర్, జాని పాల్గొన్నారు.

చెక్‌పోస్టు వద్ద రూ.లక్ష నగదు పట్టివేత

డోర్నకల్, మే 8: డోర్నకల్ చెక్‌పోస్టు వద్ద బుధవారం రూ.లక్ష నగదు పట్టుకున్నారు. గార్ల మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన చెపూరి వెంకటేశ్వర్లు పండితాపురం సంతలో పశువులు అమ్ముకొని ఆటో ట్రాలీలో వస్తుండగా డోర్నకల్ చెక్ పోస్టు వద్ద తనిఖీ చేశారు. అతడి వద్ద రూ.లక్ష నగదు ఉన్నదని, వాటికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెక్‌పోస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

డోర్నకల్: రాజుతండాలో ..

ఇనుగుర్తి: చిన్నముప్పారంలో ఓటు అభ్యర్థిస్తున్న కవిత కుమార్తె మహతి

నర్సింహులపేట: ప్రచారంలో ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దంతాలపల్లి: గున్నెపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి
- నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం
- పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్: కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఆ పార్టీకి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత కుమార్తె మహతి, జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లాలోని ఇనుగుర్తి, కేసముద్రం, డోర్నకల్, నెల్లికుదురు, నర్సింహులపేట, దంతాలపల్లి, చిన్నగూడూరు, కురవి, గంగారం మండలాల్లోని గ్రామాల్లో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఇంటింటా విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని, కేసీఆర్ 10 ఏళ్లలో చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకొని, ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకురాలు కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల పక్షాన పోరాటం చేసే బీఆర్ఎస్‌కు పట్టం కట్టలన్నారు.

తొర్రూరు: ఇంటింటా ప్రచారంలో మహిళలు

కాంగ్రెస్ హామీలను ఇక నమ్మం

తొర్రూరు: కాంగ్రెస్ మోసపూర్తి హామీలను ఇక నమ్మమని మండల కేంద్రంలోని 6వ వార్డు మహిళలు అన్నారు. బుధవారం అంబేద్కర్‌నగర్‌లో బీఆర్ఎస్ ప్రచారంలో స్థానిక మహిళలు మాట్లాడారు. అన్ని విధాలా న్యాయం చేసిన దయాకర్‌రావు వెంటే ఉంటామన్నారు.

తొర్రూరు: అమ్మాపురంలో ప్రచారంలో వీరారెడ్డి, బీఆర్ఎస్ నేతలు

సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి

తొర్రూరు, మే 8: వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అమ్మాపురం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి, ఎంపీటీసీ డొనుక ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య కోరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో రెండో రోజు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అలాగే మండలంలోని ఎస్‌వీకే తండాలో సుదీర్‌కుమార్ గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, గ్రామ నాయకులు బానోత్ కిషన్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, రవి, గోపాల్, సరోజన, శంకర్, వెంకన్న, వీరన్న, జానీ, సంతోష్, అశోక్, మల్లేశ్, రవి, శ్రీను, చిన్న సతీశ్, యుగేంధర్, రెడ్యా, భీమ్లా పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుస్తేనే పేదలకు న్యాయం

పెద్దవంగర: బీఆర్ఎస్ పార్టీ గెలుస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వీ రామచంద్రయ్యశర్మ అన్నారు. మండలంలోని పెద్దవంగర, గంట్లకుంట, పోచంపల్లి, ఉప్పరగూడెం, కొరిపెల్లి గ్రామాల్లో పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎం సుధీర్‌కుమార్‌ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పీ యాదగిరిరావు, సుధీర్‌కుమార్, సమ్మయ్య, జ్ఞానేశ్వరచారి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ముజిబుద్దీన్, భాస్కర్‌రావు, కుమారస్వామి, రాజేందర్‌నాయక్, బుజ్జమ్మ, రఘు, షర్పొద్దీన్, వేణుసాగర్, ధర్మపాల్, వెంకన్న, భిక్షపతి, అనుదీప్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: జయ్యారంలో ప్రచారం చేస్తున్న వెంకటరెడ్డి

కురవి: ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ యూత్ రాష్ట్ర నాయకుడు రవి

గంగారం: నమూనా బ్యాలెట్‌తో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

విద్యుత్‌షాక్‌తో ఆవు, ఎద్దు మృతి

కేసముద్రం, మే 8: విద్యుత్ షాక్‌తో ఆవు, ఎద్దు మృతి చెందిన ఘటన మండలంలోని మర్రితండా శివారులో జరిగింది. మర్రితండాకు చెందిన సతీశ్, శ్రీను ఆవు, ఎద్దు బుధవారం మేతకు వెళ్లాయి. మంగళవారం గాలి వానకు విద్యుత్‌వైరు తెగి పడింది. ఈ క్రమంలో ఆవు, ఎద్దుకు విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రూ. లక్ష నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు నష్టపరిహారం అందించాలని ఆందోళన చేపట్టారు.

ప్రశాంత ఎన్నికలకు కృషి చేయాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, మే 8: జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం ఐడీవోసీలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై జిల్లా లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ ప్రవీణ్, రాములు, మహబూబాబాద్, డోర్నకల్ సెక్టోరియల్ అధికారులతో ఆయన సమీక్షించి మాట్లాడారు. సెక్టోరియల్ అధికారుల బాధ్యత చాలా కీలకమైందని, ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ప్రతి రోజూ అధికారులు అప్రమత్తమై విధులు నిర్వహించాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటిస్తూ విధులు చేపట్టాలని, మే 10 వరకు పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలుంటే ముందుగానే పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి సెక్టోరియల్ అధికారులు, జిల్లా, మండల్లోని ఎంపీడీవోలు, తహసీల్దార్లతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా ఓటర్లకు కనీస సౌకర్యాలైన తాగునీరు, టెంట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఈవీఎం, వీవీప్యాట్‌లలో ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, తహసీల్దార్లు భగవాన్‌రెడ్డి, సైదులు, సెక్టార్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10 వరకు పొడిగించినట్లు కలెక్టర్ తెలిపారు.

అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి : ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

మహబూబాబాద్, మే 8: పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు సిద్ధంగా ఉండాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులను ఆదేశించారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, బందోబస్తుపై పోలీసు అధికారులతో కలిసి మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎస్పీ పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి బ్యాలెట్ బాక్సుల సంరక్షణ, చేరవేత, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు పోలీసులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహణకు అంతరాయం లేకుండా నిఘా పెంచి విధులు అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. రౌడీషీటర్లు, పాతనేరస్తులు గొడవలకు పాల్పడకుండా అవగాహన కల్పించాలన్నారు. సీఐలు, ఎస్సైలు గ్రామాల్లోని ప్రజలకు ఎన్నికల నిర్వహణపై కౌన్సెలింగ్ చేపట్టాలన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తాయని, ఇప్పటికే చేరుకున్న కేంద్ర బలగాలతో సర్కిల్ కేంద్రాల పరిధిలోకి అదనపు బలగాలతో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీఎస్ చేతన్ పండరీ, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, ఏఆర్ డీఎస్పీ విజయ్‌ప్రతాప్, సీఐలు, ఎస్సైలు, అధికారులు పాల్గొన్నారు.

బైక్ దొంగల అరెస్టు

తొర్రూరు, మే 8: జల్సాలకు అలవాటు పడి ఖరీదైన బైకలను చోరీ చేస్తున్న ఇద్దరు యువకులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కే జగదీశ్ తెలిపారు. తొర్రూరుకు చెందిన పస్తం స్వామి, వెలికట్టకు చెందిన ఎల్లూరి విక్రమ్ బైక్‌లను దొంగిలించి జల్సాలు చేస్తున్నారని గుర్తించారు. వీరి నుంచి మూడు బైక్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

బీజేపీని చిత్తుగా ఓడించాలి

తొర్రూరు, మే 8: పోరాడి సాధించుకున్న హక్కులను గుర్తించే భారత రాజ్యాంగం, అమలవుతున్న రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథ) డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని బుధవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఆయ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంయుక్త మండలాల కార్యదర్శులు చింతా నవీన్, భీమా, సురేందర్, ప్రసాద్, వెంకన్న, మల్లయ్య, సాయిలు పాల్గొన్నారు.

అకాల వర్షం.. రైతులకు నష్టం


నర్సింహులపేట: రాలిన మామిడి కాయలను ఏరుతున్న రైతులు

మహబూబాబాద్ రూరల్/ నర్సింహులపేట/ చిన్నగూడూరు/ కేసముద్రం/ దంతాలపల్లి, మే 8: జిల్లాలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి మామిడి రైతులకు నష్టం జరిగింది. తొర్రూరు, దంతాలపల్లి, కేసముద్రం, కురవి, మానుకోట మండలాల్లో మామిడి తోటల్లో ఈదురు గాలులకు మామిడా కాయలు నేల రాలాయి. బుధవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అధికారులు నష్టపోయిన తోటలను పరిశీలించారు. జిల్లాలో 194 ఎకరాల్లో మామిడి రైతులకు నష్టం జరిగిందని అంచనా వేసి నివేదికను ఉన్నత అధికారులకు పంపించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారులు విష్ణు, అనిత, రాకేశ్ పాల్గొన్నారు. నర్సింహులపేట మండల వ్యాప్తంగా గ్రామాల్లో 30 నుంచి 50శాతం వరకు మామిడి కాయలు నేలరాలాయి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. కేసముద్రం మండలంలోని రాజన్నపెళ్లికి చెందిన వేణు స్నేహితులు నలుగురితో కలిసి కారులో మహబూబాబాద్ నుంచి కేసముద్రం వస్తున్న క్రమంలో తాళ్లపూసపల్లి సమీపంలోకి రాగానే గాలివానకు తాటిచెట్టు విరిగి కారుపై పడింది. వేణుకు తీవ్రగాయాలు కాగా, చికిత్స కోసం వరంగల్‌కు తరలించారు. అమీనాపురానికి చెందిన తాజ్‌కు స్వల్పగాయాలు అయ్యాయి.

రెండు వాహనాలు ఢీ.. ఒకరి మృతి

నెల్లికుదురు, మే 8: ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఎస్సై కే క్రాంతికిరణ్ కథనం ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం జాలోరర్ జిల్లా సాయిలా గ్రామానికి చెందిన జయంతి లాల్(25) ఈ నెల 7న మండల కేంద్రంలోని రాజస్థాన్ స్వీట్ హౌస్‌లో కూలీగా చేరాడు. బుధవారం జయంతి లాల్‌తో పాటు అదే హోటల్‌లో పని చేస్తున్న నర్పత్‌తో కలిసి బట్టీకోసం కావాల్సిన చెక్క పొట్టును తీసుకొచ్చేందుకు నర్సింహులపేట మండలం కొమ్ములవంచకు బైక్(టీఎస్ 26 1597)పై వెళ్లారు. ఈ క్రమంలో నెల్లికుదురులోని మోడల్ స్కూల్ సమీపంలో మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం(టీఎస్ 24 టీ 8214) డ్రైవర్ అజాగ్రత్తగా, అతి వేగంతో వచ్చి బైక్‌ను ఢీ కొట్టాడు. జయంతి లాల్, నర్పత్‌కు గాయాలయ్యాయి. స్థానికులు తొర్రూరులో దవాఖానకు తరలిస్తుండగా జయంతిలాల్ మార్గ మధ్యంలో మృతి చెందాడు. నర్పత్ చికిత్స పొందుతున్నట్లు రాజస్థాన్ స్వీట్ హౌ స్ యజమాని పురోహిత్ కల్యాణ్ తెలిపాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దార్యప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఈఎంఆర్ఎస్ ఇంటర్ ప్రవేశాలకు

దరఖాస్తుల ఆహ్వానం

కురవి, మే 8: తెలంగాణ ప్రభుత్వ ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సీరోలు ప్రిన్సిపాల్ ఎన్ చైతన్య తెలిపారు. జిల్లాలోని ఐదు ఈఎంఆర్ఎస్‌లలో ఖాళీలకు ఈనెల 9న నుంచి 15 వరకు గిరిజన బాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సీరోలు, కురవి, బయ్యారం, కొత్తగూడెం, గూడూరులో ఖాళీలకు దరఖాస్తులను మహబూబాబాద్‌లోని ఆర్సీవో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. 22న కురవి ఈఎంఆర్ఎస్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి, సీజీపీఏ/సీబీసీఈ మెరిట్ ఆధారంగా ఆర్సీవో రాజ్యలక్ష్మి, నోడల్ ప్రిన్సిపాల్ చైతన్య సీట్లు కేటాయిస్తారని పేర్కొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

డోర్నకల్, మే 8: డోర్నకల్ పట్టణంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గురువారం నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కుడితి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జైన్‌భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ఉదయం ఎన్టీఆర్ సర్కిల్ నుంచి రైల్వే స్టేషన్ వరకు 500 మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో అభ్యర్థి కవిత భారీ ర్యాలీ ఉంటుందని, ఇందులో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.